తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# యువతను మోసం చేసిన కాంగ్రెస్

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది**



**నర్సంపేట ఆగస్టు 25 తరంగాలు :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజు మరియు దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బట్టు అరుణ రవి లతో సహా పలువురు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు వీరికి పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు తాను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని ప్రస్తుత ఎమ్మెల్యే అడ్డుకుంటున్నాడని నియోజకవర్గ అభివృద్ధి నిధులను సొంత ఏజెన్సీ కాంట్రాక్టు సంస్థకు మళ్లించుకుంటున్నాడని ఆరోపించారు కనీసం రైతుల యూరియా కష్టాలు కూడా తీర్చలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని మండిపడ్డారు రైతున రైతులను కళ్ళల్లో పెట్టుకుని చూసుకున్న ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశానని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి కొంటుబడిపోయిందన్నారు మండల అభివృద్ధికి నేను తీసుకువచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు తీసుకువస్తే అవి చెల్లవని కాంగ్రెస్ పార్టీ అసమర్ధ నాయకులు ప్రచారం చేస్తున్నారని అన్నారు అదే జీవోల ద్వారా వచ్చిన రోడ్ల పనులను రద్దు చేశారని సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వసూళ్ల దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు పోలీసులను అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలపై మన పార్టీపై కార్యకర్తల పైన దాడులు చేస్తున్నారని రానున్న రోజుల్లో మన ప్రభుత్వం ఏర్పడ్డాక ఖచ్చితంగా చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని సూచించారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కాపాడుకుంటానని అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు సుగిన రాజేశ్వర్ రావు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగిలి మండల పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి

**ఖమ్మంలో జరిగే మాలల వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి.**



**పాలేరు ఆర్సీ,24ఆగస్టు (తరంగాలు)** తెలంగాణ రాష్ట్రంలో మాలలు అందరూ ఎవరికి వారుగా సంఘాలు ఏర్పాటు చేసుకోకుండా, మాలలందరూ ఐక్యంగా తమ హక్కుల సాధనకై ఉద్యమించాలని, ఖమ్మంలో జరిగే మాలల వనమోత్సవాన్ని విజయవంతం చేయాలని మాల మాహానాడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర మంత్రి మాలల ప్రియతమ నేత గడ్డం వివేక్ నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి, ఖమ్మంలో జరిగే మాలల వనమోత్సవానికి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాల మహానాడు పేరుమీద కార్యక్రమాలు నిర్వహించడం. భవిష్యత్తులో మాలల ఉనికికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ వలన మన విద్యార్థులకు మాల ఉద్యోగులకు రోస్టర్ పద్ధతి ద్వారా తీరని అన్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మాల సంఘాలు ఒకే గొడుగు కిందికి వచ్చి మాల మహానాడు పేరుమీద వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే ఒక్కో జిల్లాలో ఐదు ఆరుగురు అధ్యక్షులుగా జాతీయ అధ్యక్షులుగా ఎవరికివారు చేసుకుంటున్నారు. ఈ పరిస్థితిని మనమందరం చూస్తూనే ఉన్నాం. అందువలన మనమందరం క్రితం లో ఐక్యంగా మాలల సింహ గర్జన రాష్ట్రం సదస్సును నిర్వహించి, పాలకవర్గాల గుండెల్లో పరుగులు పెట్టించాము. భవిష్యత్తులో కూడా మరో మారు మాలల సత్తా నిరూపించుటకు ముందుగా జిల్లాల వారీగా మేధావులు స్త్రీలు ఉద్యోగులు విద్యార్థులు యువజనలతో, ప్రజా సంఘాలతో ఆత్మీయ సమ్మేళన జరిపి హైదరాబాద్ నడిబొడ్డు వర్గీకరణ వ్యతిరేక పోరాటం సింహ గర్జన మహాసభను జరపాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి రిజర్వేషన్లను యధాతరంగా ఉంచుటకు ఏకమై ఐక్యంగా కదిలి రావాలని. మన ప్రియతమ నాయకులు వివేక్ ఈరోజు హైదరాబాదులో తన నివాసంలో ముచ్చటించడం జరిగింది. దానికి వారు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రయ్య మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు. తలమల హుసేన్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి దయానంద్, మాల మహానాడు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు, మాల మహానాడు విద్యార్థి నాయకులు సాలె నితీష్ కుమార్, యువజన నాయకులు శ్రీనివాస్ పాల్గొని త్వరలో ఖమ్మంలో జరిగే వన మహోత్సవానికి వివేక్ ని ఆహ్వానించడం జరిగింది. అలాగే ఖమ్మం జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఎక్కువ మొత్తంలో ప్రతిష్టించాలని వారు కోరడం జరిగింది. మీరు అన్నట్టుగాన అధిక మొత్తంలో అంబేద్కర్ విగ్రహాలను మీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. అలాగే భారత రాజ్యాంగం కల్పించిన వెసులుబాటును ఉపయోగించుకొని అత్యున్నత న్యాయస్థానంలో ఎస్సీ వర్గీకరణ ను రద్దు చేసే వరకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు...

# యూరియా కోసం రైతుల పడిగాపులు

**-పొద్దంతా నిలబడిన ఒక బస్తా కూడా కరువే**
**-ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు**






నర్సంపేట ఆగస్టు 25 తరంగాలు : ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతుకు కష్టం వచ్చి పడింది. తనకోసం తన కుటుంబం కోసం కాదు దేశానికి అన్నం పెట్టేందుకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. వర్షాకాలం ఖరీఫ్ సీజన్ నడుస్తున్నందున ప్రభుత్వం ముందు చూపుతో రైతులకు కావాల్సిన సరిపడా ఎరువులు నిలువలు లేకపోవడంతో రైతులు యూరియా కోసం గత 15 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలంలోని పలు గ్రామాల రైతులు గత 15 రోజులుగా పలు పంటలకు వేసుకునే యూరియా బస్తాలు దొరకక నానా తంటాలు పడుతున్నారు ఆదివారం కమ్మ పెల్లి గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం గోదాము వద్ద యూరియా లారీ వచ్చిందనే విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉదయం ఐదు గంటల నుండే క్యూ లైన్ లో నిలబడ్డారు గోదాము వద్దకు వచ్చింది 400 బస్తాలు అయితే చుట్టుపక్కల ఎనిమిది గ్రామాల నుండి 1000 కి పైగా రైతులు వచ్చి క్యూ లైన్ లో ఉన్నారు దీన్ని గమనించిన సహకార సంఘం సిబ్బంది గొడవలు జరుగుతాయని అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు దీంతో పోలీసులు వచ్చే వరకు బస్తాల పంపిణీ జరగకుండా పోలీసు పహారా మధ్య యూరియా బస్తాల పంపిణీ ప్రారంభించారు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు బస్తాల పంపిణీ జరిగిందంటే రైతులు ఎంతసేపు పడిగాపులు పడాల్సి వచ్చిందో అర్థం చేసుకోవచ్చు సహకార సంఘం సిబ్బంది యూరియా బస్తాలను సరిగా పంపిణీ చేయకపోవడంతో మహిళా రైతులు వృద్ధ రైతులు క్యూ లైన్ లో నిలబడి నిలబడి చాలా అవస్థలకు గురైనారు వారికి కనీసం మంచినీటి వసతి కూడా కల్పించకపోవడంతో ముగ్గురు రైతులు సొమ్మసిల్లి పడిపోయారు దీంతో రైతులు ఆగ్రహానికి గురై అసహనం వ్యక్తం చేశారు. రైతులు చెప్పిన వివరాల ప్రకారం సహకార సంఘం సిబ్బంది కొంతమంది అధికార పార్టీ నాయకులకు దొడ్డిదారిన యూరియా బస్తాలను పంపిస్తున్నారని ఆరోపించారు దీంతో అక్కడ గొడవ తీవ్రతరమైంది ఇద్దరు ఎస్సైలు రంగప్రవేశం చేయడంతో అప్పటికే చాలా యూరియా బస్తాలు దొడ్డిదారిన వెళ్లాయని పోలీసు అధికారులకు విన్నవించి వాపోయారు దీంతో మిగిలిన బస్తాలను రైతులకు సర్దిచెప్పి క్యూ లైన్ లో ఉన్నవారికి ఇప్పిస్తామని చెప్పడంతో వారిని చల్లబరిచారు మొదట ప్రతి ఒక్కరికి రెండు బస్తాల చొప్పున ఇస్తూ దానికి నానో యూరియా లింకు పెట్టడంతో చాలామంది రైతులు నానో యూరియా పట్ల అవగాహన లేకపోవడం మరియు అది సరిగా పనిచేయదని చెప్పినా కూడా సిబ్బంది వినకుండా నానో యూరియా తీసుకుంటేనే యూరియా బస్తాలు ఇస్తామని బెదిరించడంతో తప్పని పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని రైతులు చెప్పుకొచ్చారు చివరకు 50 బస్తాలు మాత్రమే మిగిలి ఉండడం చాలామంది రైతులు క్యూ లైన్ లో వేచి ఉండడంతో ఒక్కొక్కరికి ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేసి రేపు మళ్లీ యూరియా లోడ్ వస్తుందని చెప్పడంతో రైతులు వెనుదిర్గాల్సి వచ్చింది రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించి పంటల దిగుబడి తగ్గకుండా చూసుకోవాలని కోరుతున్నారు.

## పుష్కర మహోత్సవాలను విజయవంతం చేయాలి

**-సినీ నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్**



**గణపురం ఆగస్టు 24 తరంగాలు :** తెలంగాణ మూవీ టివి డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అసోసియేషన్. స్థాపించి 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు సోమవారం నుండి ప్రారంభం కానున్న పుష్కర మహోత్సవాలను విజయవంతం చేయాలని సినీనటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ ఆదివారం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలోఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పుష్కర మహోత్సవం ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనియన్ సభ్యులు. ఉమ్మడి వరంగల్ జిల్లా లోని నటీ నటులు అధిక సంఖ్యలో హాజరై పుష్కర మహోత్సవమ్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల అరిగోస





**నర్సంపేట ఆగస్టు 25 తరంగాలు :** కాంగ్రెస్ పాలనలో రైతులకు సకాలంలో ఎరువులు దొరకక అరిగోస పడుతున్నారని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య సొసైటీ చైర్మన్ మారం రాము సీనియర్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో రైతులు ఏ రోజు ఇబ్బంది పడ్డ దాఖలాలు లేవని కెసిఆర్ ప్రభుత్వంలో రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వారి చేతగానితనం వల్ల రైతులు అన్ని రకాలుగా బాధపడుతున్నారని ఆరోపించారు పాలనలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా అనిపిస్తుంది అన్నారు రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి బొల్లెబోయిన వీరస్వామి మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య వరంగల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు సురేష్ నాయకులు ఈదునూరి యాకయ్య గడ్డం రమేష్ రేగుల అశోక్ అడ్వకేట్ పోలిశెట్టి చరణ్ వంశీకృష్ణ నరేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

## చల్లా పరామర్శ..



**ఖిలా వరంగల్, ఆగస్టు 24,(తరంగాలు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బొజ్జం బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు ఎర్ర రాజన్ బాబును పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భానోత్ పీర్యా నాయక్ అంతిమయాత్రలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు





**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, ఆగస్టు. 24, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండా కి చెందిన బానోత్ పీర్యా నాయక్ మరణించగా వారి మరి అంతేనా యాత్రలో పాల్గొని పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలోసమ్మి గౌడ్ వెంట మునికుంట్ల కన్నయ్య, వాంకుడోత్ బిలియా, గుగులోతుసురేష్, నరేష్,రాము,కీర్యా, విజయ్, ంవాంకుడోత్ రాజా నాయక్,రమేష్, మలిచెట్టి సురేష్ బుజ్జి, సరోజ పద్మ తదితరులు ఉన్నారు.

